# వినిపించని నాదం

## జి. రజని

దూసుకుపోతోంది జి.టి.ఎక్స్ ప్రెస్. అంతకంటే వేగంగా పరిగెడుతున్న భావాలను అదుపుచేయడానికి విఫలయత్నం చేస్తూ కిటికీ కమ్మీ పట్టుకుని... కమ్మీలచుట్టూ భార్గవ చేతులు బిగుసుకున్నాయి.

ప్రియ నేస్తం విశ్వం కన్నీటితో వ్రాసిన ఉత్తరంలోని సంగతులు అతని మనసును తీవ్రంగా నలిపేస్తున్నాయి

ఈ లెటరు అందగానే నువ్వు బయలుదేరి రా. ఒక్క విషయం నీ నుంచి దాచినందుకు నన్ను క్షమించు. ద్రౌపతి మనం అనుకున్నంత సుఖంగాలేదు. సంసార జీవితంలో నిత్యం నరకం అనుభవిస్తోంది. డబ్బుకోసం మనసును చిత్రవధ చేసి ఆనందించే శాడిస్టులు ఆమె భర్త, అత్తమామలు. అక్కడికీ నేను ఏలోపం రానీయకుండానే యింతకాలం గడుపుతూ వచ్చాను. నాకు పిల్లలు లేరని తెలుసుగా. ఉన్న ఆస్తిలో సగం ద్రౌపతి పేర యెప్పుడో రాసేశాను. నావంతు వచ్చిన పంట చెల్లెలి అత్త వారికే పంపుతున్నాను. మొన్న సంక్రాంతి పండక్కి నా భార్య నగలు నలభైవేలు అమ్మి వాళ్ళ అత్తమామల చేతిలో పెట్టివచ్చాను. వాళ్ళ ఆశకి అంతులేనట్టే కనిపిస్తోంది. చిన్నప్పటినుండి మనం ముగ్గురం కలసిమెలసి తిరిగాం. ఆడాం, పాడాం. ద్రౌపతికి ఏమాత్రం బాధ కలిగిందని తెలిసినా నువ్వెంత పరితపించిపోతావో నాకు తెలుసు. ఆమె కాపరం చక్కదిద్దడానికి నా శాయశక్తులా నేను ప్రయత్నించాను. ఎక్కడా ప్రయోజనం లేదు. నువ్వు వచ్చి కమలాకర్ మనసు హఠాత్తుగా మార్చి మంచివాడిని చేసేస్తావన్నంత పిచ్చి ఆశతో యిది వ్రాయడంలేదు. అతడు అంతమాత్రానికే మంచిమార్గంలోకి వచ్చే సత్పురుషుడు కాదు. కానీ నువ్వు వచ్చి ఓదార్చి కాస్త ఊరడింపు మాటలు చెప్పి ద్రౌపతికి ధైర్యాన్ని యివ్వగలవని ఆశిస్తాను.

ఉత్తరం చదివి ముందు తెల్లబోయాడు ద్రౌపతి జీవితంలో కష్టాలుపడుతోందా. మెరిసే నక్షత్రాలకీ, చందమామకీ, మల్లెపూలకీ, నీలిమేఘాలకీ పేరు తలచినంతనే మధురమైన రాగాలను పలికించే ఇలాంటి వాటికి కష్టాలుంటాయా. ఎప్పుడూ చక్కగా స్వచ్ఛంగా నవ్వే ద్రౌపతి జీవితంలో నీడలా ఓ పట్టాన నమ్మలేకపోయాడు. వెంటనే లీవుకు అప్లై చేసి వారం రోజులు సెలవు తీసుకుని రిజర్వేషన్ లేకపోయినా గబగబా ప్రయాణమై వచ్చాడు.

రైలు విజయవాడ సమీపిస్తున్నా అతని మనసు ద్రౌపతి చుట్టూ పరిభ్రమిస్తూనే వుంది. స్టేషన్‌లో బండి దిగి ద్రౌపతి ఎడ్రసు లెటర్‌లో ఇంకోసారి చదువుకుని రిక్షాను పోనిమ్మని తల వెనక్కివాల్చి కూర్చున్నాడు భార్గవ.

చిన్నప్పుడు తాము ముగ్గురూ ఎంత ప్రేమగా మెలిగేవారు. విశ్వనాథం ఇల్లు, తమ ఇల్లు పక్కపక్కనే. స్కూలుకు వెళ్ళివచ్చి సాయంత్రం వేళ చెరువుగట్టున పరిగెట్టి తోటల్లో ఆకులు, కాయలు తెంపి పోసి నానాహంగామా చేసేవారు. ఆటపాటల్లో రోజులు క్షణాల్లా గడిచేవి. తనకు హైస్కూలు చదువు ముగియడం, నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ కావడం ఒకేసారి జరిగాయి. తను వెళ్ళిపోతుంటే ద్రౌపతి ఎంత బాధపడిందని తనకీ కన్నీళ్ళాగలేదు. బరువెక్కిన హృదయంతో వీడ్కోలు తీసుకుని కాలేజీలో చదవడానికి వెళ్ళాడు.

ఆలోచనలలో మునిగి ఇల్లువచ్చిన సంగతే గమనించలేదు రిక్షా ఆగేసరికి ఉలిక్కిపడి చూశాడు తను దిగవలసిన ప్రాంతం వచ్చింది. ఇంటి నెంబరు వుంది కనుక యిల్లు దొరకడం కూడా కష్టంలేదు.

ద్రౌపతి అభిరుచికి, లద్దం పడుతూ యింటి ముందు రంగు రంగుల పూలమొక్కలు. ఏటుచూసినా అందమైన రంగవల్లులు చక్కని ఆ వాతావరణానికి ముగ్ధుడయ్యాడు క్షణంసేపు నిలబడి కాలింగ్ బెల్ నొక్కాడు. తలుపు తెరిచిన ద్రౌపతి కొద్దిసేపు అలానే తెల్లబోయి చూసింది మరుక్షణం ఆమె ముఖం చిరునవ్వుతో విచ్చుకుంది.

"ఇప్పుడేనా రావటం" సంతోషంగా చేతిలోని సూట్‌కేస్ అందుకుంది

భార్గవ తదేకంగా కొద్దిసేపు అలానే ఆమెను చూస్తూ వుండిపోయాడు.

ఎన్నాళ్ళయిందో ద్రౌపతిని చూసి. వెళ్ళయిన ఈ అయిదేళ్ళలో అసలు ఎప్పుడూ ఇటువైపు రాందే. ద్రౌపతి ముఖంలో మునుపటి కళ లేదు. బుగ్గలు కూడా పాలిపోయాయి అయినా ఆ కళ్ళలో ఉత్సాహ తరంగాలు మాయం కాలేదు.

"ఎన్నాళ్ళయిందో నిన్నుచూసి, అసలు నేను గుర్తున్నానా!" అని నిష్ఠూరమాడింది.

"ఇంత చిక్కిపోయావేం. హోటల్ భోజనం ఫలితమేనా ఇది" అని సన్నగా మందలించింది

ఆమె మునుపటి చనువుతోనే అతడిని చకచకా కుశల ప్రశ్నలడుగుతూ కాఫీ తెచ్చి అందించింది.

భార్గవ సమాధానం చెబుతూనే అప్పుడప్పుడూ కుతూహలంగా అటూయిటూ చూస్తున్నాడు. అది గమనించి చిన్నగా నవ్వింది ద్రౌపతి.

"అత్తయ్యవాళ్ళు కాశీ వెళ్ళారు. ఇక మా ఆయన కాంప్ వెళ్ళారు. నాలుగు రోజులకు వస్తారేమో."

అతని స్నానానికి నీళ్ళు సిద్ధం చేసింది. సబ్బు, టవల్ తెచ్చి అందించింది. గోరువెచ్చని నీళ్ళతో స్నానంచేసి వచ్చేసరికి వేడివేడి అన్నం, గోంగూరపచ్చడి, కమ్మటి నేయి వేసి వడ్డిస్తుంటే జిహ్వ లేచివచ్చింది భార్గవకి. ఆంధ్రా భోజనంతిని ఎన్నాళ్ళయిందో. కలకత్తాలో చప్పిడి తిండి అలవాటై నాలుక మొద్దుబారిపో

యిన భార్గవ విస్తట్లో వంకాయల రుచి మెచ్చుకుంటూ నాలుగుముద్దలు ఎక్కువే తిన్నాడు.

వీధివైపు గదిలో పక్క వేసింది.

"కాసేపు నిద్రపో. ప్రయాణంలో అలసిపోయి వుంటావు." వక్కపొడి భరిణె అందుకుంటూ అన్నాడు "అసలు నేనెందుకు వచ్చానో నువ్వు అడగనేలేదు" పగిశిలనగా వున్నాయి అతని చూపులు.

ఎందుకో ద్రౌపతి కళ్ళు వాల్చుకుంది.

"మిగతా విషయాలన్నీ తర్వాత మాట్లాడదాం. నువ్వు నిద్రపోకూడదూ" ఆమె వెనుతిరిగి వెళ్ళిపోయింది

నిట్టూర్చి వూరుకున్నాడు భార్గవ.

ఆవేళ సాయంత్రం గన్నేరుపూల చెట్ల నీడల్లో సిమెంటుదిమ్మపై కూర్చున్న భార్గవకి కాఫీ యిచ్చి మౌనంగా ద్రౌపతి కదిలిపోతుంటే-

"ద్రౌపతీ" మెల్లగా పిలిచాడు.

ఆమె తిరిగింది

"ఇలా కూర్చో".

ఆమె అక్కడే కొబ్బరిచెట్టును ఆనుకుని నిలబడింది.

"కమలాకరం నిన్ను బాగా చూసుకుంటున్నాడా? అహో నువ్వు మరోలా అనుకోకు. నిన్ను నొప్పించాలని కాదు నా ఉద్దేశం. నిన్ను ఏడుమల్లెలెత్తుగా విశ్వనాధం ఎలా పెంచి పెద్దచేశాడో నాకు తెలుసు. నీ కంట నీరు చిందితే అతను విలవిలలాడిపోతాడు. నువ్వు కోరింది తెచ్చి క్షణాల్లో యివ్వడానికి అతనెప్పుడు వెనకాడలేదు. చివరికి తన కోర్కెను పక్కకి పెట్టి. ."

భార్గవ గుండె చిక్కపట్టుకుని అన్నాడు

"నువ్వు కావాలనుకున్న వరుడితో నీ వివాహం జరిపించాడు" ద్రౌపతి చివాలున తలయెత్తింది.


"అంటే..... .."

"అవును విశ్వం మనపెళ్ళి జరిపించాలని ఎంతో తాపత్రయపడ్డాడు. కాని నీ మనసు కమలాకరంవైపు "

అప్పటికే ఆమె కళ్ళు నీటితో నిండిపోయాయి.

తలవాల్చుకుని నిలుచుంది

కమలాకరం ఎటువంటివాడో నాకు కాలేజీలో ముందే తెలుసు చదువుపై శ్రద్ధ వుండేదికాదు. అల్లరి చిల్లరిగా కాలం గడిపేవాడు. విశ్వం అతనితో నీపెళ్ళి నిశ్చయమైందని చెబితే నేనెంత బాధపడ్డానో ఆ పరమాత్మకే తెలుసు. కానీ నువ్వతనికి మనసిచ్చావని ఏమీ చేయలేకపోయాను యదార్థం విశ్వానికి చెప్పలేక



పోయాను. కమలాకరం డబ్బును ప్రేమించేమనిషి. అతడిని చేసుకుని నువ్వు సుఖపడలేవని చెబుదామని అనుకున్నా. నీ సంతోషం పాడుచేయడం ఇష్టంలేక వూరుకున్నాను. మేమిద్దరం ఇంజనీరింగ్ కలిసే చదివాం."

ద్రౌపతి వస్తున్న దుఃఖాన్ని అవుకుంటోంది

భార్గవకి కూడా మనసు బరువుగా తోచి ఇంకేమీ మాట్లాడలేకపోయాడు.

"నిన్ను బాధపెడితే క్షమించు. ఏదో అనబోయి ఇంకేదో చెప్పినట్టున్నాను. నీ పెళ్ళి కుదిరినప్పుడు నేను చాలా కుమిలిపోయాను నీకు నచ్చిన వ్యక్తితో నీ వివాహం జరుగుతోందని సర్దిచెప్పుకున్నాను. కొన్నాళ్ళు నీకు దూరంగా వుంటేగాని నిన్ను మర్చిపోవడం కష్టం అనిపించింది. అందుకే కలకత్తాలో ఉద్యోగం రాగానే వెంటనే జాయినయ్యాను."

"నువ్వు పెళ్ళి చేసుకోదల్చుకోలేదా?" ద్రౌపతి నేలచూపులు చూస్తూ అడిగింది.

నిర్వేదంగా చెప్పాడు.

"ఇక జీవితంలో పెళ్ళే వద్దనుకున్నాను."

ద్రౌపతి మరునిమిషంలో అక్కడలేదు. దుఃఖం అవుకునే ప్రయత్నంలో లోపలికి పరిగెత్తిందని గ్రహించి నిట్టూర్చాడు.

పదిహేను ఏళ్ళనాటి కథ సినిమా రీలులా మనసులో గిర్రున తిరిగింది ద్రౌపతి పరాయిసొత్తవుతోందని కలలో ఊహించలేదు. ఆమె తనను తిరస్కరించిందంటే నమ్మలేకపోయాడు

# వినిపించని నాదం

ఎమ్మే' ఫైనలియరు పరీక్షలు వ్రాసి గదిలో బట్టలు సర్దుకుంటున్నాడు విశ్వనాధం. బ్రతుకుబాటలో సమరం ప్రారంభించడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు.

భార్గవ వచ్చి మంచం మీద కూర్చున్నాడు.

తను వచ్చిన విషయం ఎలా మొదలెట్టాలో తెలియక కాసేపు చేతిగోళ్ళవైపు మరోసారి గది గోడలవైపు చూసి తల దించుకుని కూర్చున్నాడు భార్గవ.

పలకరింపుగా నవ్వాడు విశ్వనాధం.

"ఏమోయ్. అలా వున్నావు?"

"లేదు.... మరి... అదికాదు" అంటూనే ధైర్యంగా మనసులోని మాట బయటపెట్టాడు.

"ద్రౌపతి....చదువు ఈ ఏటితో అయిపోతుందికదూ. ఏం చేస్తుంది?"


"డిగ్రీ ఫైనలియరు కదూ వ్రాసింది. సీటువస్తే ఇంకా చదువుతుందేమోలే" తేలిగ్గా అన్నాడు.

"అహ అదికాదు. తనకి చదువుకోవాలన్నా, ఉద్యోగం చేయాలన్నా అభ్యంతరం ఎవరుపెడతారు కానీ ..."

భార్గవ చివరికి అనేశాడు.

"ద్రౌపతిని..... నేను చేసుకోవాలనుకుంటున్నాను."

విశ్వనాధం ఆశ్చర్యపోయాడు.




"నిజంగానా.... నీకు అలాంటి ఉద్దేశం వుందా?"

"అవును. నేననుకోవడం ద్రౌపతి కూడా నామీద అలాంటి అభిప్రాయంతోనే వుందని. నువ్వు ఊరు వెళ్ళాక కదిపి చూడు."

"ఓహో!" విశ్వనాధం ముఖంలోకి క్రమంగా నవ్వు వచ్చింది

"అలాగే. అయితే అంతకంటే సంతోషం ఏముంటుంది. చిన్నప్పట్నుంచి మనం కలసిమెలసి తిరిగాం. ఇప్పుడు బంధుత్వం కూడా కుదిరిందంటే యిక చెప్పేదేముంది. ద్రౌపతి ఈ విషయం మాటల్లో ప్రస్తావించలేదెందుకో. అయినా ఫరవాలేదులే. నేను మెల్లిగా అడిగి కనుక్కుంటాను."

అతను వెడుతుంటే స్టేషన్‌వరకు వెళ్ళి రైలెక్కించాను.

"వెంటనే ఉత్తరం వ్రాయడం మరిచిపోకు."

అప్పటికి మూడుసార్లు అయినా చెప్పివుంటాను.

"అది నువ్వు వేరే చెప్పాలా. శుభవార్తతో వైరిస్తాను. సరేనా" విశ్వనాధం చిరునవ్వుతో చెప్పాడు.

అతను వెళ్ళిన తర్వాత ఉత్తరం కోసం అది తెచ్చే కమ్మని కబురుకోసం చకోర పక్షిలా ఎదురుచూశాడు. రోజులు నెలలు అలా రెండేళ్లు కాలచక్రంలో కలిసిపోయాయి. ఓ రోజు పోస్టులో ద్రౌపతి పెళ్ళి శుభలేఖ, విశ్వనాధం చాలా బాధపడుతూ వ్రాసిన లెటరు అందాయి.

నీకు ఈపాటికి అంతా అర్థమైవుంటుంది. నేను వెళ్ళిన తర్వాత ఉత్తరం ఎందుకు వ్రాయలేదో గ్రహించి వుంటావు. ద్రౌపతి యిదివరకే కమలాకర్ అనే అతడిని ప్రేమించిందట. పెళ్ళిచేసుకుంటే అతడినేగాని చేసుకోనని పట్టుపట్టింది. ఒక్కగానొక్క చెల్లెలు. దానికోర్కె కాదనడానికి మనసొప్పలేదు. మనం ఒకలా తలిస్తే విధి మరోలా వుంది. ఏంచేస్తాం? ఏదీ మనచేతిలో లేదు. పెళ్ళిళ్ళు స్వర్గంలోనే జరుగుతాయంటారు. ద్రౌపతికి నీ భార్య అయ్యే యోగం లేదు...." ఇలా సాగింది ఉత్తరం.

అది చదివి విచలితుడైపోయాడు.

కొన్నాళ్ళవరకు మామూలు మనిషి కాలేకపోయాడు. ఎక్కడవున్నా ద్రౌపతి అందమైన రూపు కళ్ళలో మెదిలి నరక యాతన అనుభవించేవాడు. ద్రౌపతి తనను

తిరస్కరించిందన్న ఆలోచనే అతనికి జీవితంపై విరక్తి కలిగించింది. ఇంతలోనే కలకత్తాలో పోస్టింగ్ రావడం వెనువెంటనే వెళ్ళిపోవడం జరిగాయి ద్రౌపతిని మర్చిపోవాలని చాలా ప్రయత్నమే చేశాడు సిగరెట్ వాసన పడనివాడు అక్కడికి వెళ్ళి చైన్‌స్మోకర్ అయ్యాడు ఏరోజు బార్ బాటిల్ ఓపెన్‌చేయందే నిద్రాదేవి కనికరించదు. ఈమధ్య యెందుకు దగ్గు, ఆయాసం ఎక్కువై పరీక్షలు చేయించుకుంటే తెలిసింది లంగ్స్ దెబ్బతిన్నాయని డాక్టర్ తీవ్రంగా హెచ్చరించాడు.

"మీరు డ్రింక్‌చేయడం మానేయాలి చేజేతులా ప్రాణం తీసుకోదలిచారా?" అని మందలించాడు.

"ఈ బాధ భరించేకంటె ప్రాణం పోవడమే హాయిగా వుంటుంది. అయినా సునాయసంగా మరణించే అదృష్టం వుండొద్దూ?" అతని మాటలు గొంతులోనే వుండిపోయాయి. ఇప్పుడు అతనికి మిగిలిన కోరికల్లా ఒక్కటే ప్రశాంతంగా కన్నుమూయడం. బ్రాందీ తాగితాగి అతని ఒళ్ళు ఎప్పుడో గుల్లబారిపోయింది

కళ్ళు లోతుకుపోయి, ముఖం పీక్కుపోయి మరో పదేళ్ళు వయసు పైఒడినవాడిలా వున్నాడు.

మర్నాడు భార్గవ లేచేసరికి బారెడు పొద్దెక్కింది. కళ్ళు ముఖం అతి బరువుగా వున్నాయి.

ద్రౌపతి కూడా ఏడ్చిందేమో ఉదయం కాఫీ-యిచ్చేసమయానికి ఆమె కళ్ళు కొంచెం ఎర్రగా వున్నాయి

కాఫీ తాగి టేబులో దగ్గరనుండి లేచి వచ్చెయ్యబోతుంటే చీరకొంగు వేలికి చుట్టుకుంటూ మెల్లిగా ఒక్కొక్కమాట వత్తిపలికింది.

"ఆ మాట అబద్ధం."

"ఏది?" తల వెనక్కు తిప్పాడు.

"నేను కమలాకర్‌ను ప్రేమించానన్నది."

కళ్ళుతిరిగి పడతానేమో అన్నట్లు ఆధారంకోసం తలుపు చెక్కను గట్టిగా పట్టుకుని అతి నీరసంగా చెప్పింది.

ఊహ వచ్చినప్పట్నుంచి నీమీదే మనసుపెట్టుకున్నాను. మన పెళ్ళికి ఎవరూ అభ్యంతరం చెప్పరు. పైగా ఆనందిస్తారని ఎంతో పొంగిపోయాను. కానీ ఏవిధి నాతో నాటకమాడిందో తెలియదు. చదువు ముగించుకుని వచ్చిన అన్నయ్య నీకు మేనరికం వుందని నన్ను పెళ్ళిచేసుకునే ఉద్దేశం లేదని చెప్పాడు. నా ఆశలు అడుగంటిపోయాయి. చివరికి అన్నయ్య తెచ్చిన సంబంధం ఒప్పుకోక తప్పలేదు. అసలు పెళ్ళికి ముందు కమలాకర్ ఎవరో నాకు తెలియదు ఇక తెలియని మనిషిని ప్రేమించే అవకాశం ఎక్కడ? అన్నయ్య అలా ఎందుకు చెప్పాడో. ...

నిరుత్తరుడై విన్నాడు భార్గవ

కాళ్ళకింద భూమి కదిలిందన్నా ఆశ్చర్యపోడు.

ఏమిటిది నిజమేనా విశ్వం అలాంటి వ్యక్తా! నమ్మిన మనిషినే ద్రోహించేస్తాడా ఇందువల్ల అతనికి కలిగే ప్రయోజనం ఏముంది ఇద్దరు ప్రేమికులను విడదీసి అతడు ఏమి బావుకున్నాడు. అసలు విశ్వం తనను ఎందుకు వద్దనుకున్నాడు? కమలాకర్ కంటె ఎందులో తను తక్కువ. చదువులో, అందంలో అతని కన్నా తనే మిన్న హఠాత్తుగా భార్గవ కో విషయం గుర్తొచ్చింది అవును చిన్నప్పట్నుంచి తాము క్లాస్‌మేట్స్. క్లాసులో ఫస్ట్‌మార్క్ ఎప్పుడూ తనదే. విశ్వం తెగ అసూయపడేవాడు. అన్నిసబ్జెక్టులలో నువ్వే కొట్టేయకపోతే ఒక్కటన్నా మిగతావాళ్ళకి ఉంచకూడదా" అని ఉడుక్కునేవాడు తను తేలిగ్గా నవ్వేసేవాడు. అప్పట్లో దానికింత ప్రాధాన్యం ఇవ్వలేదు. కానీ రానురాను తనంటే అతనిలో ద్వేషభావం పెరుగుతూ వచ్చిందా? అదే తన జీవితాన్ని కాటువేసిందా?

ఏరికోరి కమలాకర్‌ను యిచ్చి చేశాడు ఇప్పుడేమయింది. కమలాకర్‌లో ఒక్కొక్క వ్యసనమే బయటపడుతుంటే విశ్వం కంగుతింటున్నాడు. చేసిన పొరపాటు జ్ఞాపకంవచ్చి వుంటుంది. ఏదో కొంత పశ్చాత్తాపడుతున్నట్లే వున్నాడు. లేకపోతే ఉత్తరం అలాఎందుకు రాస్తాడు. హఠాత్తుగా ఉత్తరంలోని విషయాలు జ్ఞాపకం వచ్చాయి. వచ్చినపని మరిచిపోయి తాను జరిగినదానిగురించి వ్యధచెందుతున్నాడేమిటి? మగవాడైనా తను విశ్వం చేసిన ద్రోహానికి విలవిలలాడిపోతున్నాడే పాపం రాత్రి నుండి ద్రౌపతి ఎంత క్షోభపడుతోందో. తోడబుట్టినవాడే జీవితం నాశనం చేస్తాడని ఏ చెల్లెలు ఊహిస్తుంది.

"మరి ఇప్పు డేమనుకుంటున్నావు? జీవితాంతం ఇలాంటి భర్తతో కష్టాలు పడదల్చుకున్నావా?"

ద్రౌపతి నిర్లిప్తంగా అంది.

"ఈ దేశంలో స్త్రీ దౌర్భాగ్యం ఇంతే. భర్త యెటువంటి వాడైనా అతని నీడన బతకాల్సిందే."

అదికాదు ద్రౌపతీ. భార్గవ క్షణంసేపు ఆగాడు.

"నీకు అభ్యంతరం లేకపోతే... "

మనం మనసు విప్పి ఇప్పటికైనా మాట్లాడుకుందాం.

ఒకరినొకరు అర్థం చేసుకున్నాం. కనుక ఇప్పుడైనా నిన్ను నా జీవితంలోకి మనఃపూర్వకంగా ఆహ్వానించడానికి సిద్ధంగావున్నాను. ఏమంటావు?"

ఒకవైపు కళ్ళలో నీళ్ళూరగా మరో

## వేకువ



నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ శ్రీ ఎన్. టి. రామారావు ప్రతి వేకువ 3 గంటలకు లేవడం- అలనాటి నుండి నేటి వరకు అలవాటు! టైము. క్రమశిక్షణ . ఆయనకు ఉగ్గుపాలతో పెట్టిన విద్య. నేడు ప్రతిపక్ష నాయకుడైనా కరెక్ట్‌గా ఉదయం 7-30 గంటలకు అబిడ్స్‌లోని తమ స్వగృహం నుండి "ప్రభుత్వ వాహనం" ఎ. ఐ. యస్. 3555 వైట్ ఎంబాసిడర్ కారులో తమ "పార్టీ" కార్యాలయానికి వెళ్ళడం- కాషాయ వస్త్రాలు మాత్రమే ధరించడం ఆ మహామహుని సెంటిమెంటు!

వైపు పెదవులు సన్నగా విచ్చుకున్నాయి ద్రౌపతికి.

"కుదరదంటాను. ఆలస్యం అయిపోలేదూ. హిందూస్త్రీకి ఒక భర్తే లోకం. అదే సమాజ న్యాయం కూడాను. మొగుడు వ్యసనపరుడైనా, దుర్మార్గుడైనా జీవించివుండగా వదిలిపెట్టడం ఎవరూ హర్షించరు."

నిశ్శబ్దంగా విన్నాడు.

పరువు ప్రతిష్టల గురించి తను మగవాడు కనుక ఆలోచించలేదు. కాని ఆమె స్త్రీ కనుక ఎంత బాధ్యతతో గౌరవప్రదంగా ఆలోచించింది.

సూట్‌కేసులో మౌనంగా బట్టలు సర్దుకున్నాడు.

తలుపువారన నిలబడింది ద్రౌపతి.

"వస్తాను." గుమ్మం దాటబోతుంటే-

"నేనేమైనా నిన్ను నొప్పిస్తే క్షమించు భార్గవా."

"మనలో మనకి క్షమాపణలా. నీ నిర్ణయం నీది. నీ బ్రతుకుబాట మలచుకునే అధికారం, హక్కు నీకున్నాయి. దాని నెవరు కాదనగలరు. ఈసారి తిరిగ్గా మీవారు కాంప్‌నుండి వచ్చాక కలుసుకుంటాను సరేనా." బరువుగా బయటికి అడుగులు వేశాడు.

స్తంభానికానుకొని నిర్లిప్తంగా నిర్వేదంగా నిలబడింది ద్రౌపతి. పడలేక పడుతున్న అడుగులతో విడలేక వెడుతూ తిరిగి వెనక్కు చూస్తూ స్టేషన్‌వైపు రోడ్డెక్కాడు భార్గవ. ఆ మనోహర రూపం మర్చిపోవడం ఎవరితరం. కలకాలం అతవి గుండెల్లో నిలిచేదీపం ఆ స్త్రీమూర్తి. ఆ సున్నితమైన పల్చని చెంపలు, పచ్చ

## వినిపించని నాదం

కర్పూరం మేనిఛాయ, కలువల్లా రెపరెపలాడే కళ్ళు అందానికి ప్రతిరూపం ద్రౌపతి. తన జీవిత భాగస్వామి, తన హృదయరాణి కావలసిన దేవేరి ఏవిధి అడ్డుపడి తన అదృష్టాన్ని చెరిపివేసిందో.

విశ్వనాధం రూపంలో తనను వెంటాడిందా? అతడుచేసిన ద్రోహమే భార్గవ గుండెల్లో గుచ్చుకుంటోంది.

చేతులారా ఇద్దరి జీవితాలు భగ్నంచేశావు. ఇప్పుడు ద్రౌపతి దీన జీవితాన్ని చూసి తరించు. తిరుగుప్రయాణంలో విశ్వనాధం ఇంటికి వెళ్ళి రెండురోజులు వుందామనుకున్నాడు కాని ఇప్పుడా తలంపులేదు. తీవు కాన్సిల్ చేసుకున్నట్లు ఆఫీసుకి వైరిచ్చి కలకత్తాకు టికెట్ తీసుకున్నాడు.

తిరిగి డ్యూటీలో చేరి మామూలు కార్యకలాపాల్లో పడేందుకు నాలుగురోజులు పట్టింది.

ఒంటరిగా ఆఫీసురూములో సిగరెట్ కాలుస్తూ కూర్చున్నాడు భార్గవ. వాన జల్లు సన్నగా పడుతోంది. కిటికీ నుండి కనిపిస్తున్న పచ్చని చెట్లు ఆహ్లాదం కలిగించడంలేదు. మంటలు రేపుతున్నాయి.

"సార్ మీకేదో కవరుంది." అటెండర్ తీసుకొచ్చి ఇచ్చాడు.

ఫ్రం అడ్రసు చూస్తూనే కనుబొమలు ముడివడ్డాయి. ఓహో విశ్వనాధానికి బహుశ తను వచ్చిన సంగతి తెలిసుంటుంది. వెళ్ళి అతన్ని కలుసుకోనందుకు తెగ బాధపడి వుంటాడు. ఫూర్‌ఫెలో అప్పుడేకాదు ఇక ఎప్పటికీ విశ్వాన్ని కలుసుకోడు. అసలు ఆ మొహం చూసే అవసరం తనకికలేదు. లెటరులో ఏమి వ్రాశాడో తెలుసుకోవాలనే ఆసక్తిలేదు. యధాలాపంగానే ఒకచేత్తో సిగరెట్ పట్టుకుని చదవడం మొదలెట్టాడు.

"భార్గవా నువ్వొస్తావని వెయ్యి కళ్ళతో ఎదురుచూశాను. చివరికి ఏం జరగకూడదని తాపత్రయపడ్డానో అది జరిగిపోయింది. ద్రౌపతికి ఈరోజు దశదిన కర్మ జరిపాను. పెంచి పెద్దచేసిన ఈ చేతులతోనే దానికి తలకొరివి పెట్టాల్సివచ్చింది. ఇంత దౌర్భాగ్యస్థితి ఎవరికీ వద్దు. కమలాకర్ అతని తల్లిదండ్రులు పోలీసులకి దొరక్కుండా తప్పించుకున్నారు. తీర్థయాత్రల వంకతో పెద్దవాళ్ళు వెడితే, కాంప్ వంకతో అతను తప్పుకున్నాడు. ద్రౌపతి విషం తాగినట్లు రిపోర్టులో తేలింది భార్గవా. నేరస్థులు చట్టానికి దొరక్కపోవచ్చుకాని భగవంతుడి నుంచి తప్పించుకోగలరా వాళ్ళు....."

భార్గవకి అంతా అయోమయంగా వుంది. మొన్న స్వయంగా వెళ్ళి ద్రౌపతితో మాట్లాడివచ్చాడే. విశ్వం ఉత్తరం ఇలా రాశాడేమిటి? అతనికి తటాలున ఏదో అనుమానం తోచింది. వెంటనే టేబుల్ సొరుగులోని విశ్వం మొదటరాసిన ఉత్తరం తీశాడు. పోస్టల్ తేదీ పరిశీలనగా చూశాడు.

అంతే అతని దవడలు బిగుసుకున్నాయి. రక్తప్రసారం ఒంట్లో ఆగిందా అనిపించింది. అది మూడు నెలలక్రితం పోస్టుచేసిన ఉత్తరం....మైగాడ్.

అయితే ద్రౌపతి.......

ఒళ్ళంతా చల్లగావుండి స్వాధీనం తప్పుతోంది భార్గవకి.

విశ్వం ఉత్తరంలో అతను చదవని వాక్యాలు "ఈ దుఃఖం నేను అనుభవించాల్సిందే భార్గవా. పదిహేనేళ్ళక్రితం నీకు తీరని ద్రోహం చేశాను. ద్రౌపతి నిన్నే ప్రేమించింది. నీమీద ఎన్నో ఆశలు పెంచుకుంది. నీకుకూడా ఆమె అంటే తరగని అనురాగం. నేను అన్నీ తెలిసిన మూఢునిలా ప్రవర్తించాను. ద్రౌపతి మీద నీ మనసు విరిచేలా చేశాను. నీ ముందు మంచివానిలా నటించాను. నేను చేసిన ద్రోహానికి అల్లారుముద్దుగా పెంచిన చెల్లెలునే బలిఇచ్చి, ఇప్పుడు రంపపు కోత పడుతున్నాను. ద్రౌపతి నిన్ను చేసుకుని వుంటే ఇలా అర్ధాంతరంగా చనిపోయివుండేదికాదు. నీకు కూడా తీరని దుఃఖాన్ని కలగజేశాను. ఈ అభాగ్యుణ్ణే క్షమిస్తావా?"


ఉచితం! ఉచితం!!
21-9-90 తేదిగల
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
సంచికతో పాటు "సారణా" కంపెనీవారి
"సూపర్ క్లీనింగ్" పౌడర్ ప్యాకెట్
ఒకటి ఉచితంగా ఇవ్వబడుతుంది.
మీకాపీకై ఏజెంటుని అడగండి.